:: "సుందరకాండ పఠనం" – కార్యక్రమం ప్రారంభంలో :: (24.04.2021)

శ్రీ తెళ్ళపాక అన్నమాచార్య సంకీర్తన

01. పల్లవి : బ్రహ్మ కడిగిన పాదము ।
బ్రహ్మము తానె నీ పాదము ॥ ॥ బ్రహ్మ ॥

02. చరణం : చెలగి వసుధ గొలిచిన నీ పాదము ।
బలితల మోపిన పాదము ।
తలకక గగనము తన్నిన పాదము ।
బలరిపు గాచిన పాదము ॥ ॥ బ్రహ్మ ॥

03. చరణం : కామిని పాపము కడిగిన పాదము ।
పాము తలనిడిన పాదము ।
ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము ।
పామిడి తురగపు పాదము ॥ ॥ బ్రహ్మ ॥

04. చరణం : పరమ యోగులకు పరిపరి విధముల ।
పర మొసగెడి నీ పాదము ।
తిరు వేంకటగిరి తిరమని చూపిన ।
పరమ పదము నీ పాదము ॥ ॥ బ్రహ్మ ॥

\- - -